1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 90 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 04 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 90 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Saturday 04 April 2026 PAGES : 8 PRICE : 3/-

## అమరావతిని నాశనం చేయాలని చూస్తే శాసనం చేశాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ప్రజా విజయమని.. ఇది ప్రజా రాజధానికి దక్కిన గౌరవమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ బిల్లుకు వైకాపా మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయని చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు మద్దతిచ్చిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు చెప్పారు.

### వైకాపా నేతలు రాష్ట్రానికి ద్రోహం చేశారు

దేశంలోని అన్ని పార్టీలది ఒక దారైతే వైకాపాది మరో దారి. ఆ పార్టీ నేతలు ప్రజల చేత ఓట్లు వేయించుకుని రాష్ట్రానికి ద్రోహం చేశారు. రాష్ట్రం నాశనమైపోయినా ఫర్వాలేదని వైకాపా ముందుకెళ్లింది. అమరావతిని నాశనం చేయాలని చూస్తే మేం శాసనం చేశాం. విభజన జరిగినప్పుడు రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నా. తెలుగుజాతి కోసం సైబరాబాద్, హైటెక్‌సిటీ నిర్మించాను. రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసి విభజన చేయాలని కోరాం. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించారు. ▶మిగతా 2లో


## ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధం: రాజ్‌నాథ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 03)

దేశంలో గ్యాస్ కొరత లేదని, పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా తలెత్తే ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగిన 'సైనిక్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "సముద్ర వాణిజ్యానికి అత్యంత కీలక మార్గమైన హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్న భారత చమురు నౌకలకు మన నౌకాదళం రక్షణ ▶మిగతా 2లో


## అస్సాం స్థానిక ముస్లింలకు మేం వ్యతిరేకం కాదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 03)

అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అస్సాంలో అక్రమ చొరబాట్లను ప్రోత్సహించాయని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. అస్సాం స్థానిక ముస్లింలకు భాజపా వ్యతిరేకం కాదన్నారు. తాము వ్యతిరేకిస్తోంది చొరబాటుదార్లను మాత్రమేనని పేర్కొన్నారు. అస్సాం గణపరిషత్ (ఏజీపీ)కు చెందిన కేశబ్ మహంతా తరఫున గురువారం కాలియాబోర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో అమిత్ షా ప్రసంగించారు. భాజపా, ▶మిగతా 2లో

## అమరావతిపై జగన్ విద్వేషానికి పరాకాష్ఠ 'మావిగన్'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

రాజధాని అమరావతిపై జగన్‌కున్న విద్వేషానికి 'మావిగన్' అని మాట్లాడటం పరాకాష్ఠ అని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ఐదేళ్లపాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి ఇప్పుడు కూడా అమరావతిపై విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. అందుకే వింత పేరు మావిగన్‌ను తెరపైకి తెచ్చారని దుయ్యబట్టారు. గతంలోనూ ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయం పేరు ఎస్‌ఆర్‌ఎం అమరావతిగా ఉంటే అందులో నుంచి అమరావతి పేరును తీసేయించారని పేర్కొన్నారు. ఎన్డీయే ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ▶మిగతా 2లో

## పౌరులే దేవుళ్లు



తమ ప్రభుత్వం 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనే ప్రధానమైన పాలనా మంత్రంతో పని చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా భారత్ దూసుకెళ్తోందని, ఈ తరుణంలో ప్రజలకు అందించే సేవలను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే పౌరులే కేంద్రంగా ప్రజా సర్వీసులను తమ సర్కారు విస్తరిస్తోందన్నారు. గురువారం దిల్లీలో 'కర్మయోగి సాధనా వారోత్సవం-2026' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు ▶మిగతా 2లో

## సీసీ రహదారులను ప్రారంభించిన మంత్రి డోలా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం శివపురం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకం నిధులు రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను గురువారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పలువురు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ▶మిగతా 2లో

## మాపై వివక్ష చూపారు
### ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

రాజధాని అమరావతి బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని వైసీపీ ఎంపీలు ఆరోపించారు. రాజ్యసభలో తమ పార్టీకి ఏడుగురు ఎంపీలు ఉన్నప్పటికీ, కేవలం 5 నిమిషాలు మాత్రమే సమయం ఇచ్చారని వారు ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. అదే సమయంలో కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న తెలుగుదేశం పార్టీకి మాత్రం 20 నిమిషాల సమయం కేటాయించడాన్ని వారు తప్పుబట్టారు.

తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ తమపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు జరిగే న్యాయంపై ఎటువంటి స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. గుంటూరు - మచిలీపట్నం కారిడార్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జగన్ కోరిన విషయాన్ని వారు ఉపరాష్ట్రపతికి వివరించారు.

చట్టసభల్లో తమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, సంఖ్యాబలం ఉన్న పార్టీలకు తగిన సమయం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజధాని విషయంలో తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

## ఇంత జరిగినా జగన్ తీరు మారలేదు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

పార్లమెంట్ సాక్షిగా అమరావతికి రాజధానిగా చట్టబద్ధత లభించడాన్ని స్వాగతిస్తూ మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్, అధికారం రాగానే మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు వెనక్కి నెట్టారని విమర్శించారు. 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోయినా జగన్ తీరు మారలేదని, కనీసం రాజధాని తీర్మానం కోసం జరిగిన అసెంబ్లీ సమావేశానికి కూడా ఆయన హాజరుకాకపోవడం దారుణమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ▶మిగతా 2లో

## చంద్రబాబు పోరాట ఫలితమే అమరావతికి చట్టబద్ధత: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి అని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కొనియాడారు. ఈ విజయం వెనుక వేలాది మంది రైతుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని గుర్తు చేశారు. దేశంలో ఏ రాజధానికి లేని విధంగా పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతుతో అమరావతికి గుర్తింపు రావడం గొప్ప విషయమని ఆయన అన్నారు.అమరావతికి పునాది వేసిన నాటి నుండి ప్రధాని మోదీ రాజధానికి అండగా నిలుస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. శంకుస్థాపన సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాల నుంచి ▶మిగతా 2లో

## వేలాది బలగాలు.. రన్‌వే నిర్మాణం
## ఇరాన్ యురేనియం కోసం ట్రంప్ ప్లాన్..?

కిలోల యురేనియంపై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన ప్లాన్‌ను ఇటీవల అగ్రరాజ్య సైన్యం ట్రంప్ చేతికి ఇచ్చినట్లు తెలిసింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ యురేనియంను తరలించడం చాలా క్లిష్టమైన ప్రక్రియ అని, ఇందుకోసం ప్రత్యేకంగా రన్‌వేను నిర్మించాల్సిన అవసరం ఉందని అమెరికా మిలిటరీ వెల్లడించినట్లు సమాచారం.ఇరాన్ అణుస్థావరాలే లక్ష్యంగా గతేడాది అమెరికా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో ఇస్ఫహాన్, నతాంజ్ అణుక్షేత్రాలు దెబ్బతిన్నాయి. ఆ తర్వాత నుంచి ఇరాన్ వద్ద ఉన్న 450 కిలోల యురేనియం ఆచూకీ గల్లంతైంది. 60శాతం శుద్ధి చేసిన ఈ యురేనియం అణుస్థావరాల శిథిలాల కింద ఉండొచ్చని అమెరికా విశ్వసిస్తోంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు టెహ్రాన్‌తో చర్చలు జరపాలని భావిస్తోంది. ఒకవేళ ఇరాన్ అందుకు అంగీకరించకపోతే.. బలవంతంగానైనా దాన్ని తరలించేందుకు ఆపరేషన్



చేపట్టాలని యోచిస్తోంది. ఇందులోభాగంగానే అమెరికా సైన్యం ఓ మిలిటరీ ప్లాన్ సిద్ధం చేసినట్లు సమాచారం.ఈ రేడియో ధార్మిక పదార్థాన్ని తరలించాలంటే వేలాది మంది ప్రత్యేక శిక్షణ కలిగిన సైనికులను ఇరాన్‌కు తరలించాల్సి ఉంటుంది. యురేనియం తవ్వకం కోసం పరికరాలను కూడా వాయుమార్గంలో తీసుకురావాలి. దాన్ని వెలికితీసిన తర్వాత కార్గో విమానాల్లో ఇరాన్ వెలుపలికి తరలించాలని అమెరికా సైన్యం ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం నతాంజ్ వంటి అణుస్థావరాల వద్ద రన్‌వే నిర్మించాల్సిన అవసరం ఉంటుందని తెలిపింది.

అయితే, ఇలాంటి ఆపరేషన్లు సైనికులకు ▶మిగతా 2లో

## ఒక్క మావిగన్ ఏల.. వేన వేల పేర్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 03)

ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఒకటేంటి.. సామాజిక మాధ్యమాలన్నింటా 'మావిగన్'పై ట్రోల్స్ పేలుతున్నాయి. ప్లాన్-బిలో భాగంగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిసేలా రాజధాని ఏర్పాటు చేసి, 'మావిగన్' అని పేరు పెట్టాలన్న వైకాపా అధ్యక్షుడు జగన్ ప్రతిపాదనపై 'ఎంతసేపూ గన్‌లు, గొడ్డళ్లేనా?' అని నెటిజన్లు ప్రశ్నలేశారు. రకరకాల సూత్రీకరణలు, చిత్రవిచిత్ర సమీకరణాలను జోడించి జగన్ 'మావిగన్'ను కౌంటర్ చేస్తూ పేర్లను ప్రతిపాదించారు. 'మరి మన మూడు రాజధానుల సంగతేం చేద్దామన్నా', 'మావయ్యా! ఎలా వస్తాయ్ ▶మిగతా 2లో

# 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 3)** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతి కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుందని, కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల సంఘ నాయకులు తప్పక హాజరు కావలసిందిగా ఆమె ఆ ప్రకటనలో తెలియజేశారు.

# చలివేంద్రం ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)**

ఒంగోలులోని ఆర్టీసీ డిపో వెనుక ఉన్న 24వ వార్డులోని వంట వారికి కాలనీ లోని యువజన అభ్యుదయ సమితి వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభానికి నరసం గౌరవ అధ్యక్షురాలు, వంట వారి కాలనీ వ్యవస్థాపకురాలు తేళ్ల అరుణ ముఖ్య అతిథిగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కారు మంచి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరుణ, సికందర్, తెలుగు మహిళా నాయకురాలు మేదరమెట్ల పార్వతి, అంజమ్మ, పొన్నూరు జగదీష్, దర్శి నరసింహారావు, ఎం రత్నారెడ్డి, అనిల్, అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రహెబోతు మందిరంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు




**(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఏప్రిల్ 3)**

మేదరమెట్ల మండల కేంద్రంలోని రహెబోతు ప్రార్ధన మందిరం నందు శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. దైవ సేవకులు పాస్టర్ ఆశీర్వాదం గుడ్ ఫ్రైడే ఆవశ్యకతను జనులకు వివరించారు. ప్రభు ఏసుక్రీస్తు మనుషుల పాప పరిహార్థం కోసం కల్వరి సిలువ లో మృతి మృతి చెంది మూడో దినమున లేచాడని చెప్పారు. ప్రభు ఏసుక్రీస్తు చిందించిన రక్తం పాపాల నుంచి విముక్తి కలిగించిందని పేర్కొన్నారు. మారు మనస్సు పొంది బాప్తిసం తీసుకున్న వారికి పరలోక రాజ్యంలో చోటు ఉంటుందని పాస్టర్ ఆశీర్వాదం తెలియజేశారు. దేవుడి రాకడ త్వరలోనే ఉందని ప్రజలు జీవము గల దేవుడైన ఏసుక్రీస్తు గురించి తెలుసుకోవాలని సూచించారు.

## మొదటి పేజీ తరువాయి

# అస్సాం స్థానిక ముస్లింలకు మేం వ్యతిరేకం కాదు

ఏజీపీ ఎన్నికల పొత్తును సూర్యచంద్రులతో పోల్చారు. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చెదిరిపోవాలన్న పగటి కలలను రాహుల్ గాంధీ విరమించుకోవాలంటూ చురకలు వేశారు. ప్రపంచ ప్రసిద్ధ కాజీరంగా జాతీయ పార్కును చొరబాటుదార్లకు అప్పగించారంటూ కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులను, ఆక్రమణదారులను అక్కడి నుంచి ఖాళీ చేయించిందని అమిత్ షా తెలిపారు. ఈ చర్యను సాకుగా చూపి ప్రజల మధ్య విభేదాలు సృష్టించాలని కాంగ్రెస్ నేతలు యత్నిస్తున్నారని ఆరోపించారు.

# అమరావతిపై జగన్ విద్వేషానికి పరాకాష్ఠ 'మావిగన్'

'రాజధాని అమరావతి రాష్ట్ర ప్రజలకు ఒక సెంటిమెంట్. అది మన రాజధాని అనే భావన ప్రతి ఒక్కరిలోనూ రావాలి. అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలపాలి. రాష్ట్ర రాజధానికి స్థిరత్వం వచ్చేలా సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా, మద్దతు తెలిపిన వివిధ పార్టీల నేతలకు కృతజ్ఞతలు. రాష్ట్రాభివృద్ధి సవ్యంగా సాగాలని అందరూ సంకల్పం తీసుకోవాలి. అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకెళుతోంది. కర్నూలులో త్వరలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం' అని పేర్కొన్నారు.

**ఇది ఆంధ్రప్రదేశ్ విజయం: నాదెండ్ల మనోహర్**

బిల్లు ఆమోదం పొందడం సంతోషకరమైన విషయమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇది సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయమని అభివర్ణించారు. టెలికాన్ఫరెన్స్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు.

# ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధం: రాజ్‌నాథ్

కల్పిస్తోంది. పశ్చిమాసియాలో పరిస్థితులను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోంది. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకొని పొరుగు దేశమైన పాకిస్థాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే భారత్ ప్రతిస్పందన ఊహించనిరీతిలో నిర్ణయాత్మకంగా ఉంటుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఉగ్రదాడులు జరిగాయి. వాటిపై ఆ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఎన్డీయే ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటోంది" అని రాజ్‌నాథ్ చెప్పారు. తమ దేశంపై రాజ్‌నాథ్ వ్యాఖ్యల్ని పాక్ రక్షణశాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఖండించారు. తమపై భారత్ ఎలాంటి దాడిచేసినా ఈసారి మరింత శక్తిమంతంగా.. నిశ్చయాత్మకరీతిలో బదులిస్తామని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులు తమకు కొత్తకాదని చెప్పారు.

# పౌరులే దేవుళ్లు

యావత్ దేశంలోని అన్ని స్థాయుల సివిల్ సర్వెంట్లు పౌర కేంద్రక ప్రజా సర్వీసులనే అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పని సామర్థ్యాన్ని పెంచేందుకు కర్మయోగి సాధనా వారోత్సవం దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.

# సీసీ రహదారులను ప్రారంభించిన మంత్రి డోలా

మంత్రి స్వామి మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను పూర్తి చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ఒకటో తేదీన పింఛన్లను పంపిణీ చేస్తున్నానమన్నారు. సూపర్ సిక్స్ పథకంలోని ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం జయంతి బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంత జరిగినా జగన్ తీరు మారలేదు

వచ్చిన తక్కువ కాలంలోనే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని గంటా అన్నారు. ఏప్రిల్ 15లోపు ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ సంస్థకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఉండబోతోందని ఆయన ఒక కీలక సమాచారాన్ని వెల్లడించారు. అమరావతి, ఉత్తరాంధ్ర ప్రాంతాలు ఐటీ రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రపతి ఆమోదం లభించడంతో ఇకపై ఎవరూ అమరావతిని కదిలించలేరని, ఇది ఆంధ్రుల కలల రాజధానిగా అభివృద్ధి చెందుతుందని గంటా స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు రైతులు చేసిన పోరాటం వృథా కాలేదని, చివరకు న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు పోరాట ఫలితమే అమరావతికి చట్టబద్ధత: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

పవిత్ర జలాలు, మట్టిని తీసుకురావడం ద్వారా ప్రతి భారతీయుడిని ఈ నిర్మాణంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని, భవిష్యత్తులో ఇది ప్రపంచ స్థాయి నగరంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాజధాని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఎన్నో అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా అమరావతి కోసం ఆయన చేసిన పోరాటం ఫలితమే ఈ రోజు ఈ చట్టబద్ధత అని కొనియాడారు. రాజధాని ఎంపిక కమిటీలో సభ్యుడిగా పనిచేసే అవకాశం రావడం తనకెంతో గర్వకారణమని అన్నారు.

అమరావతిపై అమరేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని, అందుకే ఎన్ని కుట్రలు జరిగినా చివరకు న్యాయమే గెలిచిందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములైన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి దేశానికి ఆదర్శంగా నిలిచే గొప్ప రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేలాది బలగాలు.. రన్‌వే నిర్మాణం ఇరాన్ యురేనియం కోసం ట్రంప్ ప్లాన్..?

అత్యంత ప్రమాదంతో కూడుకున్నవని, వీటిని నిర్వహించేందుకు కొన్ని వారాల సమయం పట్టొచ్చని అణు, రక్షణరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది సాధ్యమే అయినా, కాల్పుల విరమణ ఒప్పందం కింద ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ సిబ్బంది సాయంతో దీన్ని వెలికితీస్తే మంచిదని అమెరికా రిటైర్డ్ జనరల్ ఒకరు అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్‌లో కొన్నిసార్లు ప్రాణనష్టం కూడా జరగొచ్చని హెచ్చరించారు.కాగా.. ఈ మిలిటరీ ప్లాన్‌పై వైట్‌హౌస్ అధికార ప్రతినిధి కరోలిన్ లివిట్ స్పందించారు. కేవలం ప్రణాళిక మాత్రమే అమెరికా అధ్యక్షుడి వద్దకు వెళ్లిందని, దానర్థం ఆ ఆపరేషన్‌పై ఆయన నిర్ణయం తీసుకున్నట్లు కాదని తెలిపారు. ఇరాన్‌లో ఇంకా విధ్వంసం మొదలుకాలేదని, రానున్న వారాల్లో అత్యంత భీకర దాడులు ఉంటాయని ట్రంప్ ఇటీవల బెదిరించిన సంగతి తెలిసిందే.

# ఒక్క మావిగన్ ఏల.. వేన వేల పేర్లు

మీకే ఇలాంటి ఐడియాలు', 'ఎవరో రాసిచ్చారు సరే, చదివే ముందైనా స్క్రిప్ట్ చూసుకోవాలి కదా?', 'ఈ వారం వచ్చిన కొత్త ఐడియా ఇదా? దీనికోసం బెంగళూరు నుంచి రావాలా?', 'మరిన్ని ప్రెస్‌మీట్లు పెట్టి ప్లాన్-సి టూ ప్లాన్-జడ్ వరకూ చెప్పండి' అంటూ చురకలేశారు. 'మేమేం పాపం చేశాం? మా జిల్లా, మా ఊరి పేరు కూడా కలిసేలా రాజధానికి నామకరణం చేయండి' అంటూ పంచ్‌లు విసిరారు. రాష్ట్రానికి రాజధాని అనే పదం రాజ్యాంగంలో లేదు అన్నప్పుడు 'మావిగన్' పదాన్ని ఎక్కడ చేర్చాలి జగన్ అని ప్రశ్నించారు.

# అమరావతిని నాశనం చేయాలని చూస్తే శాసనం చేశాం

**అభివృద్ధి వికేంద్రీకరణ తెదేపా సిద్ధాంతం**

విభజన తర్వాత పరిపాలన చేసేందుకు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితి. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయమే నా క్యాంపు కార్యాలయం అయింది. బస్సులోనే బస చేసేవాడిని. విజయవాడ-గుంటూరు మధ్య రాజధానికి అనుకూలమని 46 శాతం ప్రజలు చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ తెదేపా సిద్ధాంతం. రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని సంకల్పించాం. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఏర్పాటు చేశాం. నాకున్న అనుభవంతో తెలంగాణలోని 7 మండలాలను విలీనం చేయించా. పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పా. తెలంగాణకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు. తెలుగు ప్రజల కోసం హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. తెలంగాణ ప్రజల గౌరవాన్ని పోగొట్టుకునే పని ఎప్పుడూ చేయను" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# గర్భిణీ ప్రాణాలను రక్షించిన యశోద హాస్పిటల్

### నెలలు నిండకుండానే ప్రసవించిన శిశువు కూడా సురక్షితం

### మీడియా సమావేశంలో హాస్పిటల్ వైద్యుల వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)**




50 శాతం కాలిన గాయాలతో 27 ఏళ్ల గర్భిణీ స్త్రీ తో పాటుగా, నెలలు నిండని శిశువు ప్రాణాలు కూడా విజయవంతంగా వైద్యం నిర్వహించి కాపాడినట్లు హైదరాబాదులోని, హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్‌లో పని చేస్తున్న ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఆర్ వి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఒంగోలులోని కేబి రెస్టారెంట్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ ఆర్ వి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఒంగోలుకు చెందిన మాగంటి పూజిత 32 వారాల గర్భంతో ఛాతి, పొత్తికడుపు, కాళ్లు, చేతులు, వీపు భాగంలో తీవ్రంగా కాలిన గాయాలతో హాస్పిటల్లో చేరారన్నారు. ప్రాణాంతకమైన కాలిన గాయాలతో, అడ్వాన్స్డ్ గర్భంతో ఉన్న మహిళను రక్షించటం వైద్య బృందానికి పెను సవాల్‌గా మారిందన్నారు. మహిళను రక్షించటం కోసం ప్లాస్టిక్ సర్జన్, ప్రసూతి, క్రిటికల్ కేర్, పల్మనాలజీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ, యనస్థీషియా వైద్యులతో కూడిన ఒక బృందం రంగంలో దిగి సమన్వయంతో చికిత్స ప్రారంభించింది అన్నారు. రోగి ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలించి స్థిరపరిచిన తర్వాత 33వ వారంలో గర్భిణీ పేషెంట్ కు అర్యేగ్మెంట్స్ జేలియన్స్ క్షన్ నిర్వహించి ప్రసవింప చేశారన్నారు. ప్రసవం అనంతరం రోగికి ఎటువంటి ఇన్ఫెక్షన్ రాకుండా ఉండేందుకు, పాడైపోయిన కణజాలాన్ని తొలగించడానికి జనరల్ అనిస్టీషియా కింద పలు దఫాలుగా సర్జికల్లీ బ్రైడ్రేట్మెంట్ ప్రక్రియ నిర్వహించామన్నారు. పరిస్థితి అత్యంత కష్టంగా ఉన్నప్పటికీ, పేషంటు చికిత్సకు సానుకూలంగా స్పందించారన్నారు. గాయాలు క్రమంగా నయమవుతూ ఆరోగ్యం స్థిరపడిందన్నారు. హాస్పిటల్ డీజీఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్య బృందం కలిసికట్టుగా కృషి చేయడం వలనే పేషెంట్ ప్రాణాలతో పాటు, శిశువు ప్రాణాలు కూడా కాపాడగలిగేమన్నారు. యశోద హాస్పిటల్స్ అత్యధిక మౌలిక సదుపాయాలతో పాటు, అనుభవజ్ఞులైన వైద్య బృందం కలిగి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు యశోద హాస్పిటల్స్ వైద్య సేవలను పొందాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ ఖాసిం వలి, పేషంట్ భర్త పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 3)**



పొదిలి పాత బస్టాండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సెంటర్లో విద్యుత్ షాక్‌తో చనిపోయిన బూచిరాజు నాగరాజు కుటుంబాన్ని స్థానిక టీడీపీ నేతలు పరామర్శించారు. తొలుత నాగరాజు భౌతికఖాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నాగారాజు రెండో వార్డు 218 బూత్ కమిటీ కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చాలా చురుగ్గా పాల్గొంటూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారంలో కీలకంగా పని చేస్తూ వార్డు ప్రజల తలలో నాలుకలా పని చేసేవారన్నారు. తెలుగుదేశం పార్టీ నాగరాజు కుటుంబానికి పూర్తి అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, బండి నాగార్జున, ఎం సందీప్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక

04.04.26   శనివారం


# కనిగిరి పై బూచేపల్లి కన్ను

# కనిగిరి, దర్శి కోరుతున్న బూచేపల్లి కుటుంబం

షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 3)

కష్టకాలంలో వైసీపీకి వెన్నుదన్నుగా ఉన్న పార్టీ జిల్లా పగ్గాలు స్వీకరించాం...పార్టీకి పూర్వ వైభోగం తెచ్చేందుకు కష్టపడతున్నాం... వైఎస్ కుటుంబానికి అయిన వారు సైతం పార్టీని వదిలి వెళ్ళినా జగనన్న కోసం పార్టీని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తున్నాం...కాబట్టి మా కుటుంబానికి రెండు సీట్లు కేటాయించాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బూచేపల్లి కుటుంబం కోరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం... దర్శి ఎమ్మెల్యేగా వైసీపీ జిల్లా అధ్యక్షునిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన తల్లి బూచేపల్లి వెంకాయమ్మ ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు. ఈ ఏడాది సెప్టంబర్‌కు వెంకాయమ్మ జడ్పీ ఛైర్‌పర్సన్ పదవీ కాలం పూర్తికానుంది. ఈ పరిస్థితుల్లో దర్శితో పాటు కనిగిరి వైసీపీ టిక్కెట్ కూడా తమ కుటుంబానికి కావాలని వైసీపీ అధినేత జగన్ వద్ద చర్చ జరిగినట్లు ప్రచారం సాగుతోంది. కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి, పామూరు, హనుమంతునిపాడు, పీసీపల్లి, వెలిగండ్ల, సిఎస్‌పురం మండలాలు ఉన్నాయి. డీలిమిటేషన్‌లో కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల, హనుమంతునిపాడు మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల, పొదిలి మండలాలతో పొదిలి నియోజకవర్గం ఏర్పడ నుందనే ప్రచారం సాగుతోంది. వైసీపీకి బలమైన హనుమంతునిపాడు, వెలిగండ్ల మండలాలు పొదిలికి వెళితే కనిగిరిలో టీడీపీ, వైసీపీల మధ్య నువ్వా...నేనా అన్న పరిస్థితి ఏర్పనుంది. అంతే గాక పార్టీ ఇన్‌ఛార్జి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కూడా తగ్గే పరిస్థితిలు ఉన్నాయి. బిసివై పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కనిగిరి వచ్చిన సందర్భంగా ప్రకటించారు. దీంతో యాదవ సామాజికవర్గం ఓట్లు చీలే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో పూర్తి ఆర్థిక, అంగ బలం ఉన్న బూచేపల్లి కుటుంబం నుండి వైసీపీ తరుపున పోటీ చేస్తే కనిగిరిలో గెలుపు అవకాశాలు ఉంటాయని బూచేపల్లి అనుకూలురు అంటున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్న బూచేపల్లి కుటుంబం వైసీపీ పాలనలో కూడా అప్పటి కనిగిరి ఎమ్మెల్యే బుర్రా కు వ్యతిరేకంగా పని చేసిన సందర్భాలున్నాయి. బుర్రాకు తెలియకుండానే హనుమంతునిపాడు, వెలిగండ్ల జడ్పీటిసిలు దద్దాల నారాయణ యాదవ్, గుంటక తిరుపతిరెడ్డిలకు విలువివ్వడంతో పాటు నిధుల కేటాయింపులో కూడా వారికే అనుకూలంగా వ్యవహించారు. అప్పటి నుండి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల బూచేపల్లికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. మాజీ మంత్రి బాలినేని వైసీపీని వీడి జనసేనలో చేరడంతో దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి వెంటే దద్దాల, గుంటకలు తిరుగుతున్నారు. గురువారం వెలిగండ్ల వచ్చిన జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2029 ఎన్నికల్లో నారాయణను గెలిపించాలని సభాముఖంగా అన్నా నాయకులు రాజకీయంగా చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే చర్చ కనిగిరిలో నడుస్తుంది. అంతేగాక

## డీలిమిటేషన్‌తో మారనున్న రాజకీయ ముఖచిత్రం

## మహిళా రిజర్వేషన్‌తో వెంకాయమ్మ కూ అవకాశం



కనిగిరికి జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఏ చిన్న ప్రయివేటు కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించనుండడంతో మహిళలకు ఏ నియోజకవర్గం కేటాయించినా అక్కడ జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ జనరల్‌కు కేటాయించిన స్థానంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పోటీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కనిగిరి వైసీపీ టిక్కెట్ కోసం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, వైసీపీ సిఈసి సభ్యులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి లు కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పార్టీ ఇన్‌ఛార్జి దద్దాల, బూచేపల్లి కుటుంబం కనిగిరి నుంచి పోటీ చేస్తామంటే కాదనలేని పరిస్థితి. కనిగిరి వైసీపీలో వర్గపోరు తీవ్రంగా ఉంది. ఇప్పటికే డాక్టర్ పెరుగు మురళీకృష్ణతో పాటు ఆయన తల్లి తిరుపతమ్మ, మాజీ మండల పార్టీ కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి లను వైసీపీ అధిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేసింది. అంతే గాక నామినేటెడ్ పదవులు పొందిన ఓ నాయకుని పై కూడా త్వరలో సస్పెన్షన్ వేటు పడనుందని కనిగిరిలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ నాయకుని బంధుగణం గత ఎన్నికల్లో పూర్తిగా టీడీపీకి మద్ధతుగా నిలిచారు. ఆ నాయకునికి జన బలం లేదని పార్టీలో అంతర్గత కలహాలు సృష్టిస్తూ పార్టీని నాశనం చేస్తున్నారని వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, జడ్పీటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డిలు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఆ నామినేటెడ్ మాజీ ప్రజాప్రతినిధిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తే పార్టీకి మేలు జరుగుతుందని అధినేత జగన్‌కు వివరించినట్లు సమాచారం. కనిగిరి వైసీపీ టిక్కెట్ పై రోజుకో చర్చ జరుగుతుండడంతో పార్టీ క్యాడర్ అయోమయంలో ఉంది....!!

## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 3)

రాచర్ల మండలంలోని ప్రముఖ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పాల్గొని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆలయ పరిసరాలను పరిశీలించి ఉత్సవాల ప్రత్యేకతను, ఆలయ చరిత్రను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శనివారం జరగబోయే తెప్పోత్సవ ఏర్పాట్లను సైతం ఆమె పరిశీలించారు. గుండంలో జరిగే ఈ తెప్పోత్సవాన్ని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఆలయ ఈవో నాగయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్తశుద్ధితో పనిచేయాలి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 3)

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. కారుణ్య కోటాలో ఉద్యోగాలు పొందిన 9 మందికి జిల్లా కలెక్టర్ నియామక పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. విధుల నిర్వహణలో పరిజ్ఞానం పెంచుకొని మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.



## సోలార్ విద్యుత్ ఏర్పాటుతో పర్యావరణ పరిరక్షణ

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 3)

ఇంటి పైన సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటుతో పర్యావరణాన్ని కాపాడవచ్చని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గిద్దలూరు మండలం కిష్టంశెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం పీఎం సూర్య పథకం కింద

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు



## అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 3)

మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్కాపురం పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత విచ్చేసి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు











ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దయతోనే మార్కాపురం జిల్లా ఏర్పడిందని, ఈ బ్రహ్మోత్సవాలలో ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి రథోత్సవం, ఒంగోలు జాతి పశు ప్రదర్శన పోటీలు బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు గతంలో కంటే వైభవంగా నిర్వహిస్తామని రథోత్సవం రోజు సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.





















## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

# సోలార్ విద్యుత్ ఏర్పాటుతో పర్యావరణ పరిరక్షణ



130 గృహాలకు ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ కనెక్షన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద అన్ని వర్గాల వారికి 6 లక్షల సోలార్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. రాబోయే 5 నెలల్లో ఈ కలెక్షన్ల ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 'కుసుమ్' పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే అందుబాటులోకి తెచ్చి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పారు. విద్యుత్ బిల్లులు పెంచకుండా లో వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయం లేకుండా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ ఇటువంటి పథకాలను నిరుపేదలు అందుపుచ్చుకొని లబ్ధి పొందాలన్నారు. ఇటువంటి సోలార్ కనెక్షన్లు ఇంటి పైన ఏర్పాటు చేసుకోవడం వల్ల నిరంతరం విద్యుత్తు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామంలో సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేసుకున్న వారందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి ఎపియన్‌జిఓ అసోసియేషన్ కృతజ్ఞతలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)**

ఉద్యోగుల పెండింగ్ బకాయిలు విడుదల చేసినందుకు ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలయజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జెఏసి చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ కృషితో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బకాయలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.7,000 కోట్లకు పైగా బకాయిల విడుదలకు ఆమోదం తెలపడం ఉద్యోగులకు ఎంతో ఊరటనిచ్చే సానుకూల చర్య అని పేర్కొన్నారు. బకాయిలు విడతల వారీగా చెల్లిస్తున్నప్పటికీ, వాటి విడుదల వేగవంతం కావాలని ఉద్యోగులు ఆశిస్తున్నారని చెప్పారు. ఇటీవల ప్రభుత్వం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ చెల్లింపుల కోసం మొత్తం రూ.7,059 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. ఈ మొత్తంలో రూ.1,847.83 కోట్లు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ రూ.3,411.03 కోట్లు, గ్రాట్యుటీ బకాయిలు రూ.1,800 కోట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ రూ.223.47 కోట్లు, పోలీసు సిబ్బందికి అదనపు సరెండర్ లీవ్ చెల్లింపులు ఉన్నాయని తెలిపారు. అలాగే జిపిఎఫ్ కింద రూ.1,847.83 కోట్లు, అలాగే గవరన్మెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ క్రింద ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం, పెండింగ్ ఆర్థిక అంశాల పరిష్కారానికి ముందుకు రావడం అభినందనీయమని కె శరత్ బాబు అన్నారు. అలాగే పే రివిజన్ కమిషన్ ను వెంటనే నియమించి ఇంటేరియం రిలీఫ్ మంజూరు చేయాలని అదే విధంగా పెండింగ్ డిఏలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ గుర్తింపు కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడం గర్వకారణమని అన్నారు. ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు బాబు వలనే నేడు ఇటువంటి చరిత్ర సాధ్యం అయ్యింది అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అర్ సి హెచ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ పురోగతి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నిరంతర కృషి మరియు రాష్ట్ర ప్రభుత్వ సానుకూల దృక్పథం ఫలితమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎపియన్‌జిఓ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విద్యా సాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డివి రమణ నేతృత్వంలో ఉద్యోగుల కు రావలసిన రాయితీలు అన్ని సాధించుకుంటా మన్న నమ్మకం ఉందన్నారు. సంక్షేమం కోసం అసోసియేషన్ ఎప్పటికీ కట్టుబడి పనిచేస్తుందని, అలాగే పిఆర్‌సి కమిటీ నియామకం, సరెండర్ లీవ్‌కు సంబంధించిన బిల్లులు సహా ఇతర పెండింగ్ బిల్లుల త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె శివ కుమార్, సహా అధ్యక్షులు యం వేంకటేశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి మాధవి, ఉపాధ్యక్షులు బి ఏడుకొండలు, తోట శ్రీనివాసు, పి రామాంజనేయులు , అర్ దీపక్ కుమార్, బి విజయ్ కుమార్, కె కోటేశ్వరమ్మ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బి కృష్ణ కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు యం శ్రీనివాసరావు (వాసు), డి వెంకటేశ్వర్లు, డి మధుసూదనరెడ్డి, కె రాజేష్ బాబు, వి హరి బాబు, ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజెష్, కార్యదర్శి షేక్ మగ్దుం షరీఫ్, జిల్లా కన్వీనర్ సిహెచ్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# మార్కాపురం జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 3)**

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం విజయ సునీత ను కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అందుకు తమ వంతు సహాయ, సహకారాలు ఎళ్ళప్పుడు ఉంటాయని తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 3)**

పొదిలి పట్టణంలో విద్యుత్ షాక్ తో పెయింటర్ బూచిరాజు నాగరాజు (45) మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. పట్టణంలోని తాలూకా ఆఫీస్ విధికి చెందిన బూచిరాజు నాగరాజు పెయింటర్, డ్రైవర్‌గా రోజువారి దినసరి కూలిగా పనిచేస్తూ ఉంటాడు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కన ఒక నూతన భవనానికి రంగులు వేసే పనిలో భాగంగా సున్నం వేస్తున్నాడు. నూతన భవనానికి సమీపంలో 11 కెవి హెచ్‌టి లైన్ ఉండడంతో పెయింటింగ్ వేస్తుండగా పొరపాటున తీగలకు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై బిల్డింగ్ పై నుంచి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమై మృతి చెందాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ప్రాణాలు కోల్పోయిన నాగరాజును పోస్టుమార్టం నిమిత్త ప్రభుత్వ వైద్యశాల తరలించారు. పొదిలి ఎస్‌ఐ సూరెడ్డి రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెయింటింగ్ కార్మికుడిగా, డ్రైవర్‌గా కుటుంబ జీవనం సాగిస్తున్న నాగరాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిఐటియు నాయకులు

పొదిలి పాత బస్టాండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సెంటర్లో విద్యుత్ షాక్ తో చనిపోయిన బూచిరాజు నాగరాజు కుటుంబాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రాయల మాలకొండయ్యలు శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉన్న నాగరాజు తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను కలిసి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా సిఐటియు కార్యదర్శి రాయళ్ల మాలకొండయ్య, నాయకులు తాళ్లపల్లి కొండయ్య, రవి, శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.





# అనారోగ్య కారణాలతో బాధపడే వారిని మూల్యాంక నిధుల నుంచి మినహాయించండి

## ఎస్‌టియు మార్కాపురం జిల్లా శాఖ విజ్ఞప్తి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)**

పదో తరగతి పరీక్షల మూల్యాంకన విధుల నుంచి అనారోగ్య కారణాలతో బాధపడే వారిని మినహాయించాలని ఎస్టియు మార్కాపురం జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక విజ్ఞప్తి చేసారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ సివి రేణుకను మార్కాపురం జిల్లా ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్, రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు కే ఎర్రయ్యలు ఇతర సభ్యులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, వేసవి తాపానికి ఏ ఒక్క ఉపాధ్యాయుడు ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చంటి బిడ్డల తల్లులకు వెన్నెముక, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, న్యూరో సమస్యలతో బాధపడే వారికి మూల్యాంకన విధుల నుంచి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల అధ్యక్షులు అక్కల నారాయణ, రిటైర్డ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చే అమృత ధార చలివేంద్రం

## మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎక్సైజ్ సిఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ కొండారెడ్డి



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 3)

బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్ ఎస్సీ హాస్టల్ వద్ద శుక్రవారం ఉదయం శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో వేసవి తాపాన్ని తీర్చేందుకు ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఏపీ జెడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణల ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సీఐ సీతారామిరెడ్డి, బద్వేల్ అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి, డాక్టర్ వాసుదేవారెడ్డి, డాక్టర్ సత్యప్రసాద్, ఫైర్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రారంభించారు. మంచినీటి చలివేంద్రానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు అధికారులకు శాలువాలతో ఘనంగా వార్త స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్, అర్బన్ రిపోర్టర్ వల్లంకొండు వెంకటరమణ, కె వి సుబ్బారావు, సివి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ కొండారెడ్డి, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ సతీష్ కుమార్, వాసుదేవా హాస్పిటల్ డాక్టర్ వాసుదేవరెడ్డి, ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరమన్నారు. ఎండలు మండిపోతున్న ఈ సమయంలో బాటసారులకు, విద్యార్థులకు, డైలీ కూలీలకు, తోపుడు బండ్లు వ్యాపారస్తులకు, ఆటో వారికి దాహార్తిని తీర్చడం కన్నా గొప్ప పుణ్యకాలం మరొకటి లేదన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే మంచినీళ్లు ఎంతో కీలకమన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ఏర్పాటు చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్న చలివేంద్రాలు ప్రస్తుత వేసవి కాలంలో ఎండల తీవ్రకు దృష్టి సామాన్య ప్రజలకు తాగునీరు అనేది అత్యవసరంగా మారిందన్నారు. మార్కెట్లో లీటర్ దాదాపు పది రూపాయలు విలువ ఉందని ఇటువంటి తరుణంలో రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛమైన మినరల్ వాటర్ కూల్ వాటర్ ద్వారా ప్రజల దాహార్తి చేర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ ఉచిత చలివేంద్రాలు వారి దాహార్తిని తీర్చడమే కాకుండా ఆర్థికంగా కూడా ఎంతో ఆసరాగా నిలుస్తాయని పలువురు కోరారు. మరికొందరు కూడా ముందుకు వచ్చి మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుట కొరకు కృషి చేయాలని వారు కోరారు. వేసవికాలంలో చలివేంద్రాల వద్ద ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉండే విధంగా చలివేంద్ర నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, ఆవోపా సెక్రటరీ సీవీ నాగేశ్వరరావు, వల్లంకొండు రాఘవేంద్ర, అనిత్, ఖాదర్ భాషా, ఆవులేటి శేఖర్ రాయల్, ఓబులేష్, బ్రహ్మయ్య, శీలం శంకర్, బ్రహ్మయ్య, వల్లంకొండు శివకుమార్‌తో పాటు పలువురు సహకరించిన దాతలు ఎక్సైజ్, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు ఎస్ఐ జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 3)

వేటపాలెంలోని గడియార స్తంభం వద్ద శుక్రవారం ఈగల్ టీం, వేటపాలెం పోలీసుల ఆధ్వర్యంలో నిషేధిత డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. నేటి యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి వలన ఎంతో మంది జీవితాలు నాశనం అయ్యాయని ఆయన చెప్పారు. డ్రగ్స్ కు బానిసలై విలువైన జీవితాన్ని బలి చేసుకోవద్దని ఎస్సై జనార్ధన్ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 3)



ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం ఇంకొల్లు, మార్టూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతో కలిసి హారిజన్ స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11 గంటలకు భీమవరం గ్రామంలో శ్రీరామ కళ్యాణ మండపాన్ని మంత్రులతో కలిసి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఇంకొల్లులో భీమాస్ ఫుడ్ ప్యారడైజ్ ఓ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు మార్టూరులోని వివేకానంద స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమాలకు కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్ఐ జీవి చౌదరి హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఏప్రిల్ 3)

తిరుపతి జిల్లా నాయుడుపేట డివిజన్ పరిధిలోని దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు శుక్రవారం ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ జీవి చౌదరి పర్యవేక్షణలో ప్రధాన రహదారుల పై వాహనదారులను ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ జీవి చౌదరి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమించి మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, వారి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి రథోత్సవంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)

ఒంగోలు నగరంలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి రథోత్సవంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎంపీ మాగుంటకు ఈవో రావెళ్ల శివశంకర్ స్వాగతం పలికారు. గోవిందా...గోవిందా అంటూ స్వామివారి రథాన్ని లాగారు. ఈ రథోత్సవంలో కోలాటాలు, డప్పుల చప్పుళ్లతో రథోత్సవం సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. రథోత్సవంలో చైర్మన్, కమిటీ సభ్యులు, తాత ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 3)
యేసు ప్రభువుకు సిలువ వేసిన రోజునే గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటామని పొన్నలూరు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ చుండి ప్రభాకర్ అన్నారు. స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శుక్రవారం క్రిస్టియన్లు ఘనంగా గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ప్రభువుకు శిలువ వేసిన రోజున యేసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ చర్చిలలో ఆరాధన



కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభువును స్మరిస్తూ ప్రార్ధనా గీతాలు పాటల పాడారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు ఎస్ఐ జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 3)
వేటపాలెంలోని గడియార స్తంభం వద్ద శుక్రవారం ఈగల్ టీం, వేటపాలెం పోలీసుల ఆధ్వర్యంలో నిషేధిత డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జనార్దన్ పాల్గొని మాట్లాడారు. నేటి యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి వలన ఎంతో మంది జీవితాలు నాశనం అయ్యాయని ఆయన చెప్పారు. డ్రగ్స్ కు బానిసలై విలువైన జీవితాన్ని బలి చేసుకోవద్దని ఎస్సై జనార్ధన్ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం చిన్నచూపు

### వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి 11న బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ దీక్ష
### రామచంద్ర యాదవ్ దీక్షలను జయప్రదం చేయాలంటూ బీసీవై నాయకురాలు మీసాల సామ్రాజ్యం పిలుపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 3)
రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పట్ల కూటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, వారి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసమే బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11న ఆమరణ దీక్ష చేపట్టినట్లు, దీక్షకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని బీసీవై నాయకురాలు మీసాల సామ్రాజ్యం పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎంసీఏ భవన్లో శుక్రవారం బీసీవై నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీవై పీఏసీ సభ్యులు మీసాల సామ్రాజ్యం మాట్లాడుతూ బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సింహ గర్జన సందర్భంగా ఐదు డిమాండ్లను కూటమి ప్రభుత్వం ఎదుట ఉంచి, మార్చి 31లోపు పరిష్కరించాలని గడువు విధించారన్నారు. ప్రభుత్వ స్పందించి పరిష్కరించకపోతే ఏప్రిల్ 11న ఆమరణ దీక్ష చేపడతానని ప్రకటించారన్నారు. అందులో భాగంగా ఈ నెల 11న బోడె రామచంద్ర యాదవ్ ఆమరణ దీక్ష చేపడుతున్నారని, దీక్షకు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎస్ ఇ సి మెంబర్ నర్రావుల శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహ గర్జన సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ బడుగు బలహీన వర్గాలకు చెందిన సమస్యల పరిష్కారం కోసం ఐదు డిమాండ్లను కూటమి ప్రభుత్వం ముందు ఉంచారు అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో బీసీలకు 1000 ఎకరాల స్థలం కేటాయించాలని, అలాగే బీసీలకు ఉద్యోగాలలో, రాజకీయాలలో 44% రిజర్వేషన్ కల్పించాలని, సంపూర్ణ కుల గణన చేపట్టాలని, బీసీ కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయాలని బీసీలలోని 139 కులాలు గత 79 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పార్టీ సంతనూతల పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోకల వెంకటరమణా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ కృష్ణ యాదవ్, సిరిమెళ్ళ రాజ్యలక్ష్మి, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు మీసాల తిరుపతిరావు, బలరాం, తదితరులు పాల్గొన్నారు.





# రంగనాయకస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 3)
రాచర్ల మండలంలోని నెమలిగుండం రంగనాయకస్వామి దేవస్థానం నందు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తమల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కుటుంబ సమేతంగా శుక్రవారం ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కుటుంబ సమేతంగా కళ్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీని ప్రారంభించిన సీఐ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 3)
గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలోని కాలేజీ రోడ్డు నందు మున్నంగి ఆశీర్వాదం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎండ తీవ్రత దృష్ట్యా శుభ శుక్రవారం సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా క్రైస్తవ యువత ఈ కార్యక్రమంలో పాల్గొని పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని సిఐ సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నంగి రాజు, వేసపోగు రాజు, రాజేష్, వరప్రసాద్, విజయ్, క్రైస్తవ సహోదరి, సహోదరులు పాల్గొన్నారు.

# పోషకాల గని.. తర్బూజా



సీజన్‌ను బట్టి మన జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రత్యేకించి వేసవి కాలంలో శరీరానికి చలువనిచ్చే పండ్లను, కూరగాయలను ఆహారంలో తప్పకుండా భాగం చేసుకోవాల్సిందే.

కాలానుగుణంగా లభించే పండ్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరగడమే కాకుండా కాలక్రమేణా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇక ఎండ వేడిమి నుంచి శరీరానికి తక్షణ శక్తినందించే పండ్లు ఎన్నో ఉన్నప్పటికీ తర్బూజా ప్రత్యేకత వేరని చెబుతున్నారు.

**పోషకాలు పుష్కలం!**

ఈ పండులోని వివిధ పోషకాలు శరీరంలో నీటి స్థాయులను పెంచి డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

తర్బూజాలో విటమిన్-ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి సమస్యలను దూరం చేయడమే కాకుండా కంటి చూపు సామర్థ్యాన్ని పెంచుతుందట.

క్యాలరీలు తక్కువగా ఉండే ఈ పండును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీర బరువును నియంత్రించుకోవడంలో సహాయపడుతుంది.

ఈ పండుని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందట.

ఈ పండులోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన సమస్యలను తగ్గించడమే కాకుండా కురుల సంరక్షణకు కూడా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.

ఇన్ని ప్రయోజనాలున్నందుకే సమ్మర్‌లో ఈ పండును కచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# వేసవిలో చలువ చేసేందుకు..

ఎండలు మొదలయ్యాయి. వాతావరణంలో వేడి పెరిగే కొద్దీ తరచూ పెదాలు ఎండిపోవడం, నాలుక తడారిపోవడం సహజమే! ఇది క్రమంగా డీహైడ్రేషన్ సమస్యకు దారితీస్తుంది. ఇలాంటప్పుడు మంచి నీటిని మరింత రుచిగా తయారుచేసుకొని తాగితే ఈ సమస్యను సులువుగా అధిగమించచ్చు.. తద్వారా శరీరానికి చలువ కూడా చేస్తుంది.

ఎండలు మొదలయ్యాయి. వాతావరణంలో వేడి పెరిగే కొద్దీ తరచూ పెదాలు ఎండిపోవడం, నాలుక తడారిపోవడం సహజమే! ఇది క్రమంగా డీహైడ్రేషన్ సమస్యకు దారితీస్తుంది. ఇలాంటప్పుడు మంచి నీటిని మరింత రుచిగా తయారుచేసుకొని తాగితే ఈ సమస్యను సులువుగా అధిగమించచ్చు.. తద్వారా శరీరానికి చలువ కూడా చేస్తుంది.



కొన్ని రకాల పండ్లు, కూరగాయలు, తులసి, పుదీనా లాంటి ప్రత్యేకమైన ఆకులు నీటిలో వేయడం వల్ల వాటిలోని యాంటీ ఆక్సిడెంట్‌లు, ఖనిజాలు నీటిని మరింత శక్తిమంతంగా మారుస్తాయంటున్నారు నిపుణులు. ఇవి డీహైడ్రేషన్ నుంచి కాపాడటమే కాకుండా శరీరంలోని మలినాలనూ తొలగిస్తాయి.? సన్నగా గుండ్రంగా తరిగిన కీరా ముక్కలు, నిమ్మకాయ ముక్కలు, కొన్ని పుదీనా లేదా తులసి ఆకులు నీటిలో వేయాలి. మంచినీటికి బదులుగా వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ దరిచేరదు. అంతేకాదు.. నిమ్మకాయలోని ఎలక్ట్రోలైట్లు శరీరానికి శక్తినిచ్చి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.



గుప్పెడు వట్టి వేర్లను శుభ్రం చేసి, ఒక నెట్‌క్లాత్‌లో వదులుగా కట్టి మంచినీటిలో వేయాలి. లేదా నేరుగా నీటిలో వేసి, వట్టి వేర్లు నీటి అడుగుకు చేరగానే పైన తేలిన నీటిని మంచినీళ్ల బదులుగా తాగితే శరీరంలోని వేడి తగ్గుతుంది. ఈ చిట్కా ఒత్తిడినీ దూరం చేస్తుందట. లీటరు నీటికి అర కప్పు చొప్పున పుచ్చకాయ ముక్కలు వేయాలి. అలాగే ఇందులో నాలుగు కీరా ముక్కలు, కొన్ని పుదీనా ఆకులు చేర్చాలి. మండే ఎండల్లో సైతం ఇది మీ శరీరాన్ని చల్లబరుస్తుంది. ముక్కలుగా చేసిన స్ట్రాబెర్రీ, గుండ్రంగా తరిగిన నారింజ ముక్కల్ని నీళ్లలో వేసుకొని తాగితే డీహైడ్రేషన్ తగ్గడమే కాకుండా.. శరీరానికి 'సి' విటమిన్ అందుతుంది. అంతేకాదు.. చర్మం కాంతివంతంగానూ మారుతుందట. గులాబీ రేకులను నీటిలో వేసి.. ఈ నీటిని తాగితే శరీరంలోని అధిక వేడి అదుపులోకి వస్తుందని చెబుతున్నారు నిపుణులు.

# చెమటతో తిప్పలా?



ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి.

ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి.

తలలో చెమట తగ్గాలంటే ముందు చేయాల్సింది కేశ ఉత్పత్తులను మార్చడమే. ఈకాలం జిడ్డుగా ఉండే నూనెలు, క్రీమీ షాంపూలకు దూరంగా ఉండాలి. వీటికి మాడునుంచి విడుదలయ్యే నూనెలు, దుమ్మూ చేరి సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. కాబట్టి, నీటి, జెల్ ఆధారిత షాంపూలను ఉపయోగించాలి.

ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి చల్లదనం కోసం వెదుకుతుంటాం కదా! కురులకీ అది అవసరమే. అందుకని తలస్నానానికి ముందు కలబంద గుజ్జును కానీ, పుదీనా రసాన్ని కానీ మాడుకి పట్టించండి. ఇవి ఇన్‌ఫెక్షన్లను దూరంగా ఉంచడంతోపాటు, మాడునీ తాజాగా ఉంచుతాయి.

ప్రతి రెండు రోజులకోసారి తలస్నానం తప్పనిసరి. అప్పుడు మాడు శుభ్రంగా ఉంటుంది. అయితే కురులు పూర్తిగా ఆరాకే జడ వేసుకోవాలి. జడనీ వీలైనంత వదులుగా వేసుకోండి. తలమీద నేరుగా పడే ఎండ కూడా చెమటకి కారణమే. కాబట్టి, ఎండలోకి వెళు _న్నప్పుడు కాటన్, గాలి ప్రసరణ బాగుండే వస్త్రాలు లేదా టోపీతో తలని కవర్ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. చెమట నుంచి పూర్తిగా తప్పించుకోవడం కష్టం. కానీ కొన్ని జాగ్రత్తలతో సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. కురులనీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ప్రయత్నించండి మరి.

# రోజ్ వాటర్ ఇలా కూడా



సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

జుట్టు నిర్జీవంగా, గడ్డిలా కనిపిస్తోందా? అయితే రోజ్ వాటర్ స్ప్రే చేసి, ఆపై నెమ్మదిగా దువ్వండి. తేమ అంది, కురులు మెరుస్తాయి. మెత్తగా నిగనిగలాడుతూ కనిపించాలంటే గులాబీ నీటికి కొన్ని చుక్కలు ఆర్గాన్ ఆయిల్‌ని కలిపితే సరి.

సరిగా నిద్ర లేకపోయినా... బాగా అలసిపోయినా ఆ ప్రభావం కనిపించేది కళ్ల దగ్గరే కదూ! రోజ్ వాటర్‌ని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచండి. తరవాత బయటకు తీసి, కాటన్ ప్యాడ్ మీద చిలకరించండి. ఆపై వాటిని కళ్లమీద ఉంచి, కాసేపు విశ్రాంతి తీసుకుంటే సరి. కళ్ల వాపు, ఎర్రదనం, అలసట... అన్నిటినీ మటుమాయం చేస్తుంది.

ఎండ వేడి, ఏసీ చల్లదనం ఏవైనా ముఖాన్ని నిర్జీవంగా మారుస్తాయి. అలాంటప్పుడు ముఖమ్మీద దీన్ని స్ప్రే చేసుకోండి. తేమను అందించడమే కాదు... తాజాగానూ మారుస్తుంది. పైగా మేకప్ వేసుకున్నా పనిచేస్తుంది. మిస్ట్‌లా పనికొస్తుంది కాబట్టి, బ్యాగులో తప్పక ఉంచుకోండి మరి.

ఎండలో కాసేపు ఉంటే చాలు చర్మం ఎర్రబడిపోతుంది చాలామందికి. ఆపై దురద, మంట. అలాంటప్పుడు చర్మాన్ని మరింత ఇరిటేట్ చేయని, ఇన్‌ఫ్లమేషన్ పెంచని పరిష్కారాలు కావాలా? అయితే రోజ్‌వాటర్‌ని కలబంద గుజ్జుతో కలిపి రాస్తే చాలు.

లిప్‌బామ్ ఎంత రాసినా ప్రయోజనం లేదా? ముందు కాస్త రోజ్‌వాటర్ పట్టించి, తరవాత లిప్‌బామ్ రాయాలి. దీనివల్ల తేమ ఎక్కువసేపు ఉంటుంది. పెదాలూ మృదువుగా కనిపిస్తాయి.

# కళ్ల కింద నల్లటి వలయాలు తగ్గాలంటే..



కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

కారణాలేమిటి?నిద్రలేమి, అలసట, కంప్యూటర్/మొబైల్ ఎక్కువసేపు వాడడం, ఒత్తిడి, పోషకాహార లేమి, తగినన్ని నీళ్లు తీసుకోకపోవడం.. ఇలా చాలా అంశాలు కళ్ల కింద నల్లటి వలయాలకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు.

అదేవిధంగా హైపర్ పిగ్మెంటేషన్, వృద్ధాప్యం, ఎగ్జిమా, కొన్ని రకాల ఎలర్జీలు, ఎండలో ఎక్కువగా తిరగడం, మేకప్ పూర్తిగా తొలగించుకోకపోవడం.. వంటి కారణాల వల్ల కూడా కళ్ల కింద చర్మం నల్లగా మారే అవకాశం ఉందంటున్నారు.


**ఈ మార్పులు తప్పనిసరి!**

ఈ సమస్య పరిష్కారం కోసం జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ కనీసం 7-8 గంటలు కంటి నిండా నిద్ర పోవాలి. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి. ఒత్తిడి, ఆందోళనల నుంచి దూరంగా ఉండాలి. ఇందుకోసం ధ్యానం, యోగా.. మొదలైన వాటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి అని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ సహజ చిట్కాలతో..**

ముఖాన్ని శుభ్రపరచుకోవడం కోసం చర్మతత్వానికి సరిపడే సబ్బులను ఎంచుకోవాలి.

మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలామందికి నిద్ర ముంచుకొస్తుంటుంది. అయితే పని వల్లో, ఇతర కారణాల వల్లో ఆ నిద్రను ఆపుకోవడం.. లేదా కాఫీ, టీలతో నిద్రను దూరం చేసుకోవడం చేస్తుంటారు. ఇది మంచిది కాదు. ఇంట్లో ఉండే వారు వీలైతే మధ్యాహ్న సమయంలో కాసేపు కునుకు తీయడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. అయితే అది అరగంటకు మించకుండా చూసుకోవడం మంచిది. అర్ధరాత్రి వరకు మేల్కొనకుండా సాధ్యమైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించాలి. దీనివల్ల కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి, ఆందోళన కలిగించే వ్యక్తులు, వస్తువులకు పూర్తి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకాన్ని తగ్గించాలి.యితే కళ్ల కింద నల్లటి వలయాలు ఒక్కోసారి అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. అందువల్ల పైన చెప్పిన చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోతే.. అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com